ప్రజాశక్తి

సోమవారం 10 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

మిన్నంటిన రోదనలు

రోడ్డుపై పడి ఉన్న మృతదేహాలు

శ్రీకాళహస్తీలో లారీ ఢీకొని ఆరుగురు మృతి

విజయవాడ బాలాజీనగర్‌లో విషాదఛాయలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

వెంకన్న దర్శనం ముగించుకుని స్వస్థలానికి తిరిగి వెలుతున్న ఓ కుటుంబాన్ని లారీ మత్యు రూపంలో కబళించింది. అతివేగంగా వస్తున్న లారీ కారును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు దుర్మరణం పాలైన దుర్ఘటన ఆదివారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని మిట్టకండ్రిగ సమీపంలో చోటుచేసుకుంది.

శ్రీ కాళహస్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన ఆరుగురు మృతి చెందడంతో నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో విషాధ చాయలు అలముకున్నాయి. దైవ దర్శనానికి వెళ్లిన ఇద్దరు స్నేహితుల కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర విషాధాన్ని కల్గించింది. మృతులంతా కృష్ణలంక బాలాజీ నగర్ ప్రాంత వాసులు కావడంతో ఆదివారం సాయంత్రం పరిసర ప్రాంతాల్లో స్థానికులు తీవ్ర విషాధంలో మునిగిపోయారు. నగరంలోని కృష్ణలంక గరికపాడు వెంకటేశ్వరరోడ్డులోని బాలాజీ టవర్స్‌లోని ప్లాట్‌నెంబర్ 304లో నివాసం ఉంటున్న తుంగల రమేష్, కృష్ణలంక ప్రాంతానికి చెందిన కోటినగర్‌కు చెందిన పి.నరసింహమూర్తి ఇద్దరు స్నేహితులు తిరుపతి వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో మృత్యువాత పడ్డారు. వీరిద్దరూ మంచి స్నేహితులు కావడంతో ఇద్దరు కుటుంబ సభ్యులు శుక్రవారం సాయంత్రం నగరం నుండలి

ధ్వంసమైన కారు

ఇన్నోవా కారులో తిరుపతి బయలుదేరి వెళ్లారు. శనివారం ఉదయం తిరుపతి వెళ్లి దైవ దర్శనం చేసకుని ఆదివారం ఉదయం శ్రీ కాళహస్తి దేవాలయానికి వెళ్లి అక్కడ దర్శనం చేసుకుని విజయవాడ తిరుగు ప్రయాణం రావాలని ముందుగా నిర్ణయించుకున్నారు. ఇదే విధంగా శనివారం తిరుమలలో దర్శనం పూర్తవడంతో ఆదివారం ఉదయం తిరుమల నుండి శ్రీ కాళహస్తి బయలు దేరారు. శ్రీ కాళహస్తి సమీపంలో మార్గమధ్యలో లారీని తప్పించబోయి కారు, లారీ ఢీకొన్నాయి. ఈప్రమాదంలో కారులో ప్రయాణం చేస్తున్న ఆరుగురు కుటుంబ సభ్యులు మరణించారు. కారులో ప్రయాణిస్తున్న భరత్ రమేష్ కుమారుడు (మిగతా 6లో)

ఈ క్రాప్ నమోదుకు సన్నాహాలు

- ఈ ఏడాది జియో ఫెన్సింగ్ పద్ధతిలో నమోదు
- సెప్టెంబరు 20వ తేదీ లోగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులు అమ్మాలన్నా, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భాల్లో నష్ట పరిహారాలు, ఇన్‌పుట్ సబ్సీడీపై విత్తనాలు అందాలన్నా ఈ క్రాప్ నమోదును ప్రభుత్వాలు తప్పనిసరి చేశాయి. ఈ నేపథ్యంలోనే 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ పంటల ఈ క్రాప్ నమోదు పక్రియకు జిల్లా వ్యవసాయశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల రెండో వారంలో మొదటి సోమవారం నుంచి ఈ క్రాప్ నమోదు ప్రక్రియను ప్రారంభించి సెప్టెంబర్ 20వ తేదీ వరకు కొనసాగించడానికి రంగం సిద్ధం చేసింది. ఈ క్రాప్ పూర్తయిన తర్వాత క్షేత్రస్థాయిలో జాబితాలను సోషల్ ఆడిట్‌కు ఉంచుతారు. ఆ తర్వాత తుది జాబితాను సిద్ధం చేస్తారు. ప్రభుత్వ మార్గదర్శల ఆధారంగా ఈ సీజన్‌లో జియో ఫెన్సింగ్ పద్ధతిలో ఈ క్రాప్ నమోదు జరగనుంది. జిల్లా వ్యాప్తంగా 3.18 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులు 4, 62, 500 ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ వరకు రెవెన్యూ 1 బి అడంగల్ ఆధారంగా రైతు పొలం సర్వే నంబర్, భూమి విస్తీర్ణం తీసుకుని సాగు చేసిన పంట వివరాలను ఈ క్రాప్‌యాప్‌లో నమోదు చేసి ఇకవైసి చేశారు. ఈ ఏడాది క్షేత్రస్థాయిలో సాగవుతున్న పంటను ఈ క్రాప్ యాప్‌లో గ్రామ వ్యవసాయ సహాయకులు (విఒఎ)లు ఫొటో క్యాప్చర్ చేయాలి. దీన్ని జియోఫెన్సింగ్ విధానంగా చెబుతున్నారు. వ్యవసాయ భూములతో పాటు, రియల్ ప్లాట్లు, కాలువలు, రోడ్లు తదితరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకుని అక్రమార్కులు, దళారులు, మిల్లర్లు రైతుల నుంచి పంటలను చౌకగా కొని ప్రభుత్వానికి అమ్మి లబ్ధిపొందుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ అక్రమాలను కట్టడి చేయాలనే ఉద్దేశ్యంతోనే జియో ఫెన్సింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

సోషల్ ఆడిట్

రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె)ల్లో పనిచేసే విఒఎలు పొలం వద్దకు వెళ్లి సంబంధిత భూముల సర్వే నెంబరు, విస్తీర్ణం, రైతులపేర్లు, ఆధార్ నెంబర్లు, ఏ రకం వంగడాలను సాగు చేశారు? తదితర వివరాలను క్షేత్రస్థాయి నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. రైతుల సెల్‌ఫోన్లకు వచ్చిన ఓటీపీ నెంబరు చెప్పిన తరువాతనే పంటల వివరాలు ఈ క్రాప్‌లో నమోదు అవుతాయి. నమోదు పూర్తిచేసిన తరువాత సంబంధిత వివరాలతో కూడిన జాబితాలను సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్)లో భాగంగా ఆర్‌బీకేలలో, సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. తనికీల్లో ఏమైనా తప్పులుంటే సరిచేయాలని ప్రభుత్వం జారీ చేసిన (మిగతా 6లో)

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహనరావు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పద్మ

యాసిడ్ దాడిలో ముగ్గురికి గాయాలు

బాధితులకు ఎమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పరామర్శ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం ఐతవరం గ్రామంలో శనివారం రాత్రి ముగ్గురిపై ఓ వ్యక్తి యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఐతవరం గ్రామంలో ఉంటున్న అక్కిపల్లి తిరుపతమ్మ (28)పై మణిసింగ్ యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ సమయంలో పక్కనే ఉన్న ఆమె కుమారుడు నాగ మోహిత్ (6), అక్క కుమార్తె సువర్ణ (19)లకు గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వారిని విజయవాడలోని ఆంధ్రా ఆస్పత్రికి తరలించారు. తిరుపతమ్మకు పది సంవత్సరాల క్రితం రాము గణేష్‌తో వివాహమైంది. హైదరాబాదులో అపార్ట్మెంట్ భవన నిర్మాణాల వద్ద కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. రాముగణేష్ ఎనిమిది నెలల క్రితం చనిపోయాడు. రెండు నెలల క్రితం నెల్లూరుకు చెందిన ఆటోడ్రైవర్ మణిసింగ్ ఫేస్‌బుక్ ద్వారా తిరుపతమ్మకు పరిచయం అయ్యాడు. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. తిరుపతమ్మ ఐతవరం గ్రామంలో కొద్దిరోజుల క్రితం ఒక గది అద్దెకు తీసుకుని ఉంటుంది. ఈ క్రమంలో మణిసింగ్ తరుచూ ఐతవరం వచ్చి తిరుపతమ్మను కలుస్తున్నాడు. వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. అతనికి టిబి జబ్బు ఉండటంతో పెళ్లికి ఆమె నిరాకరించింది. శనివారం రాత్రి తిరుపతమ్మ ఇంటిలో నిద్రించిన అతను (మిగతా 6లో)

రహదారుల నిర్మాణానికి సిఎంఒ నిధులు

- ఎఫ్‌డిఆర్ టెక్నాలజీలో నిర్మాణాలకు ప్రతిపాదనలు
- కృష్ణాజిల్లా ఆర్‌అండ్‌బి ఇంజినీరింగ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాస్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రహదారులు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) రోడ్లుకు సిఎంఒ కార్యాలయం నుంచి ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని కృష్ణాజిల్లా ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. ఫుల్ డెప్తు రిక్లమేషన్ (ఎఫ్‌డిఆర్) నూతన విధానంలో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. ఎన్‌డిబి రహదారులు నిర్మాణానికి కసరత్తు చేస్తున్నట్లు ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: ఆర్ అండ్ బి రహదారులు జిల్లాలో ఎన్ని కిలోమీటర్లు మేర విస్తరించి ఉన్నాయి? మరమ్మతులు నిర్వహిస్తున్నారా?

జవాబు: జిల్లాలో మొత్తం 1,472. 136 కిలో మీటర్ల ఆర్ అండ్ బి రహదారులు విస్తరించి ఉన్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పుత్తులు రవాణాలో ఆర్ అండ్ బి రహదారులు కీలకంగా ఉన్నాయి. నిరంతరాయంగా రోడ్ల నిర్వహణ జరుగుతోంది. నూతన నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. తారురోడ్లకు పలు ప్రాంతాల్లో ఫ్యాచ్ వర్కులు నిర్వహించాం.

ప్రశ్న: సిఎంఒ కార్యాలయం నుంచి ఎంత నిధులు విడుదలయ్యాయి?

జ: ఇండిమెంట్ టూ రైడింగ్ కింద సిఎఒ కార్యాలయం నుంచి నేరుగా నిధులు మంజూరయ్యాయి. 73 కిలోమీటర్లు నిర్మాణానికి రూ. 29 కోట్లు విడుదలయ్యాయి. టెంటరు దశలో ఉన్నాయి. స్టేట్ హైవేలకు సంబంధించి నాలుగు వర్కులకు రూ. 13.7 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి రహదారుల పనులు చేపడతాం.

ప్రశ్న: ఎన్‌డిబి ఫండ్స్‌తో రహదారుల నిర్మాణాలు ఎక్కడ వరకు వచ్చాయి?

జ: ఉమ్మడి కృష్ణాజిల్లాలో 13 రహదారుల విస్తరణ, నిర్మాణాలకు న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డిబి) నిధులు రూ. 233 కోట్లు విడుదలయ్యాయి. 13 రహదారులకు సంబంధించి 140.69 కిలోమీటర్లు మేర విస్తరణ, నిర్మాణాలు (మిగతా 6లో) .

వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు

- **మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

ప్రజాశక్తి -నందిగామ : పరాజయం కళ్ళ ముందు కనబడుతుంటే అసహనం హద్దులు దాటి వైసిపి పార్టీకి పేరు పెట్టుకున్న దివంగత నేత పుట్టినరోజు నాడు మాట్లాడాల్సిన విషయాలు కూడ మరిచి, వివేకం కోల్పోయి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ప్రతిపక్ష నాయకురాలిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు పని అని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.ఆదివారం నాడు తన కార్యాలయంలో పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ప్రతిపక్షం వారు చేసిన విమర్శలకు, ఆరోపణలకు జవాబు చెప్పలేని పరిస్థితుల్లో మిమ్మల్ని ప్రశ్నించిన వారిపై చౌకబారు వ్యక్తిగత విమర్శలు చేసి ప్రజల దష్టిని మళ్లించాలని ప్రయత్నిస్తే మీరు మరింత పలుచన అవ్వడం తప్ప ఏం ప్రయోజనం ఉండదని అన్నారు.ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీల పై మేము వ్యక్తిగత విమర్శలు చేయాలనుకుంటే మీ సొంత పార్టీ వైసీపీ నాయకులు మీ గురించి మాట్లాడుకుంటున్న విమర్శలు గురించి చెప్తేనే మీరు తలదించుకోవాల్సి వస్తుందని తెలిపారు. వ్యక్తిగత విమర్శలు రాజకీయాల్లో ఆరోగ్యకరమైన సాంప్రదాయం కాదని భావించి మేము ఆ విషయాల జోలికి వెళ్లడం లేదుసిసి కెమెరాల లోంచి చూసి కేవలం డబ్బులు వచ్చే పనిమీద వచ్చిన వారినే ముందుగా మీరు కలుస్తారని, సాధారణ ప్రజలు గంటలతరబడి వేచి ఉండాల్సిందేనన్న విషయాన్ని సుబాబుల రైతులు కూడ స్వయంగా సోషల్ మీడియాలో తెలియజేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఇసుక దగ్గర నుంచి ఆఖరుకు రోడ్డు పక్కన ఉన్న చెట్ల అమ్మకాల వరకు జరిగిన అవినీతి గురించి సమగ్ర వివరాలు అనేకసార్లు పత్రిక ముఖంగా తెలియపరిచామని తెలిపారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల : ఆర్థిక బాధలు తాళలేక పురుగుమందు సేవించి మూడు రోజులపాటు మత్యువుతో పోరాడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని పెండ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాలకు పెండ్యాల గ్రామానికి చెందిన సంకుల రాము (37) అనే వ్యక్తి వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు. ఆర్థిక బాధలతో సతమతమవుతూ ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం పంటచేలకు ఉపయోగించే గడ్డి మందు త్రాగాడు. అపస్మార్క స్థితికి వెళ్లిన రామును గమనించిన బంధువులు పుటాహుటిన మంగళగిరిలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పిళ్ళా సత్య వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు.

కారు, బైక్ ఢీ : వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బైపాస్ రోడ్డు జాతీయ రహారిపై కారు ఢీకొట్టిన సంఘటనలో బైకిస్తు మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తిరువూరు మధిర రోడ్డుకు చెందిన గొలమందల మధు(32) ఆదివారం సాయం త్రం ముత్త గూడెం వైపు నుండి తిరువూరు వస్తుండగా బైపాస్ రోడ్డు సూర్య రెస్టారెంట్ సమీపంలోకి రాగానే వెనుక నుండి ఇద్దరు వ్యక్తులు వస్తున్న బైక్ దికొట్టింది. దీనితో మధు కిందపడ్డాడు. అదే సమయంలో విజయవాడ నుంచి భద్రాచలం వెళ్లే కారు ఢీకొట్టడంతో మధు అక్కడికక్కడే మతి చెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలసులు తెలిపారు.

రెండు కేజీల గంజాయి స్వాధీనం

- **ఎనిమిది మంది అరెస్టు**

ప్రజాశక్తి-మైలవరం : గంజాయి కలిగి ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రెండు కేజీల 700 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మైలవరం ఏసిపి ఎం ,రమేష్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మైలవరం జి.కొండూరు మండలాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిఘా ఉంచామన్నారు. మైలవరం జి కొండూరు స్టేషన్లో పరిధిలో కొండపల్లి విజయవాడకు చెందిన ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి నుండి 2.7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు .మైలవరం చెందిన ,క్రీస్తు రాజు .జాఫర్ అనే వారి నుండి గంజాయిని కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు. గంజాయి కి సంబంధించిన ఏ సమాచారం అయినా 14500 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం తెలపాలని సూచించారు. గంజాయి రవాణా నిరోధంలో ముద్దాయిని అరెస్టుచేసి శాఖ చక్యంగా వ్యవహరించిన మైలవరం సి.ఐ. మోహన్ రెడ్డి ఎస్.ఐ.లు హరిప్రసాద్, ధర్మరాజు, ఐడి పార్టీ వారి.సిబ్బందిని అభినందించారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం చందాపురం అండర్ పాస్ వద్ద గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నందిగామ ఎస్ఐ పండుదొర ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగజ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపి సురేష్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలోని క్రిస్టియన్‌పేటలో క్రిస్టియన్ పేట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాని బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగామ సురేష్, అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుతో కలిసి ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ పేట యూత్ ఆధ్వర్యంలో పెద్దగూడెం నుంచి క్రిస్టియన్ పేట బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకరావు మాదిగ, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వరరావు, దివి మార్కెట్ యాడ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జై జీవన్ యూత్, క్రిస్టియన్ పేట యూత్, ఎమ్మార్పీఎస్ నేతలు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి సురేష్

వాహనదారులకు జరిమానా విధిస్తున్న పోలీసులు

వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులో ట్రాఫిక్ నిబంధనలు పాటిం చని వాహనదారులకు ఎస్సై -2 పద్మారావు జరీమాన విధించారు. ఇటీవల నియోజక వర్గంలో జరిగిన అనేక ప్రమాదాల్లో వాహ నాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం ఉండటంతో ట్రాఫిక్ నిబంధనలను పాటించని వాహనదారులకు ఆదివారం అయన అవగాహన కల్పించి పలు వాహనదరులకు జరిమానా విధించారు. వాహన దారులకు హెల్మెట్, అతివేగం, పరిమితికి మించి ప్రయాణాలు, సరైన పత్రా లు లేకుండా ప్రయాణించటం వల్ల చట్టప రమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. నిబంధనలు పాటించని వాహనదారుల నిర్లక్ష్యంతో ప్రమాదాల రూపంలో మరొకరి జీవితాన్ని చీకట్లోకి నేట్ట టం హత్యానేరం అవుతుందన్నారు.

రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-పెదపారుపూడి : రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామ వీఆర్వో చాట్ల అజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ విజయవాడ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం భవనంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా కోన ఆంజనేయ కుమార్ (చంటి), ప్రధాన కార్యదర్శిగా జి.అనుపమ, కోశాధికారిగా బిఎస్ జాన్సన్ ప్రదీప్ కుమార్ లతోపాటు మొత్తంగా 26 మంది కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల వీఆర్వోలు హాజరయ్యారని అజయ్ వివరించారు.

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కుటుంబానికి 100 రోజుల నిబంధన వెంటనే తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు.బి.వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని గాదే పూడి గ్రామంలో లో ఉపాధి కూలీలతో ఆదివారం సమావేశం నిర్వహిం చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అప్పునీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా వీరంకి బేబీ కమిటీ సభ్యులుగా సుబ్రహ్మణ్యం,పుష్పరావు ,నాగ కుమార్ ప్రసన్న ,పాల్ తదితరులను ఎన్నుకొన్నారు.అనంతరం తీర్మానాలు ఆమోదించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ మేట్ల వ్యవస్థను కొనసాగించాలనీ, మేట్‌కి రూ.10 వేలు జీతం ,టచ్ ఫోన్ ఇవ్వాలని, ఎఫ్ఎకు రూ.26 వేలు జీతం ఇచ్చి పర్మినెంట్ చేయాలని కోరారు. రూ.500 రోజువారీ కనీస వేతనం, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్‌చేశారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.

ఒత్తిడికి దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ ఉద్యోగులు విధుల నిర్వహణలో భాగంగా ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనలన పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు తెలిపారు. మండల పరిధిలో వక్కలగడ్డలో ఇటీవల మరణించిన ఉపాధ్యాయులు కొల్లూరు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. సురేష్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. . ఉపాధ్యాయునిగా ,సంఘ నేతగా సురేష్ తన విధులను నిజాయితీ నిబద్ధతతో నిర్వర్తించారని పేర్కొన్నారు. సురేష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మోహన్ రావు,మేడేపల్లి సుబ్బారావు, పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని 3 వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సుభాని బావ షేక్ యూసఫ్ అలీ మతి చెందడంతో ఆదివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

గన్నవరంలో మంచినీటికి కటకట

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీలోని పాత గన్నవరం, సొసైటీ పేట, ముస్లిం పేట, గాజులపేట ఏరియాలో నీళ్లు రాకపోవడంతో జనాలు మూడు రోజుల నుంచి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోనాయి చెరువు వద్ద పైప్ లైన్లు పగలడంతో నీటిని వదలలేదు. పంచాయతీ కార్మికులు మూడు రోజుల నుండి పైప్లైన్ రిపేర్లు చేసేందుకు నాన పగ చాట్లు పడుతున్నారు. పైపులు సెట్ కావడం లేదని, కొత్తగా జాయింట్ వేసిన ఓడిపోతుందని సిబ్బంది చెప్తున్నారు. సరైన పద్ధతిలో రిపేర్లు చేయని కారణంగా ప్రజలకు నీరు విడుదల చేయలేని పరిస్థితి వచ్చింది. అధికారులు దగ్గర ఉండి సిబ్బందితో పైపులకు జాయింట్లు వేయించిన నీటి ప్రెజర్ కు ఓడిపోవడంతో ఉపయోగం ఉండడం లేదు. మూడు రోజుల నుంచి మంచి నీరు లేక జనాలు అల్లాడిపోతున్నారు. పంచా యితీకి పర్మినెంట్ కార్యదర్శి లేకపోవడంతో, ఇన్చార్జి కార్య దర్శి సత్యబాబు పనులు చేయించడానికి తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు. మరోవైపు ఆర్థిక ఇబ్బందుల వల్ల పనులు జరగడం లేదనే వాదన ఉంది. ఏ పని చేయాలన్నా ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని డబ్బులు వచ్చిన తర్వాత పనులు చేయాల్సి రావడంతో అకస్మాత్తుగా వచ్చే రిపేర్లు పనులు చేయించడం సాధ్యం కావడం లేదని సిబ్బంది చెప్తున్నారు. అయినా సొంతంగా డబ్బులు వెచ్చించి పనులు చేయడానికి సిబ్బంది పడుతున్న పాట్లు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. వేలాది కుటుంబాలు మంచినీరు లేక, కనీసం వాడుకునేందుకు నీరు లేకపోవడంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని వాపోతున్నారు. పంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీరు పోయించాల్సి ఉన్నా, ఆర్థిక ఇబ్బందులు కారణంగా ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులుపంచాయతీ లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దుకాణాన్ని ధ్వంసం చేసిన దుండగులు

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని దావాజిగూడెంలో ఓ వ్యాపార దుకాణంపై గంజాయికి అలవాటు పడిన కొంత మంది దుండగులు దాడిచేసి ధ్వంసం చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన లోయ పైడేశ్వరరావు పామర్తినగర్ సెంటర్లో పాల డెయిరీ నడుపుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున మాస్కులు ధరించి వచ్చిన ముగ్గురు వ్యక్తులు సదరు దుకాణంలోకి చొరబడి ఇనుప రాడ్లతో కౌంటర్ అద్దాలను పగులకొట్టడంతో పాటు షాపు షెట్టర్ తెరిచే ప్రయత్నం చేశారు. ఈ శబ్దాలు విన్న చుట్టూ పక్కల వారు అక్కడికి చేరుకోవడంతో ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు. ప్రత్యక్ష సాక్షులు సదరు దాడికి పాల్పడిన వ్యక్తులు అదే ప్రాంతానికి చెందిన సాగర్, హేమంత్, సాగర్ బావగా గుర్తించారు. ఈ ఘటనపై పైడేశ్వరరావు గన్నవరం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. గతంలో సాగర్ గంజాయి మత్తులో రోడ్డుపై అల్లరి చేస్తుండడంతో మందలించననే కక్షతో ఈ దాడికి పాల్పడినట్లు పైడేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉద్యోగానికి వెళ్లి తెల్లవారుజామున వచ్చే తన పెద్ద కుమారుడు వంశీపై దాడికి సాగర్ కుట్ర పన్నాడని తెలిపారు. ఈ రోజు వంశీ డ్యూటీకి వెళ్లకపోవడంతో తన దుకాణంపై దాడి చేసినట్లుగా పైడేశ్వరరావు అనుమానం వ్యక్తం చేశారు. ధ్వంసమైన దుకాణాన్ని ఉప సర్పంచి వేల్పూరి బసవరావు, పలువురు గ్రామ పెద్దలు పరిశీలించారు. దాడికి పాల్పడిన నిందితులను పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

శ్రీహరికోటకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : శ్రీహరికోటలో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి ఈనెల 14వ తేదీన ఇస్రో సమస్త ప్రతిష్టాత్మకంగా ప్రయోగిస్తున్న చంద్రయాన్ 3 రాకెట్ లాంచింగ్ ను వీక్షించేందుకు అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని వివిధ కళాశాలలు పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. దీనికోసం డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు నడుపుటకు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 13వ తేదీ రాత్రి 7 గంటలకు అవనిగడ్డ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని చెప్పారు. ఈ స్పెషల్ బస్ కు రానుపోను చార్జీలు ఒక్కొక్కరికి రూ రెండువేల టికెట్ దరగ నిర్ణయించామన్నారు. చంద్రయాన్ 3 ను వీక్షించడానికి ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ఇస్రో సమస్త వెబ్సైట్లో ఐదు రోజులు ముందే ఆధార్ నెంబర్తో ఆన్లైన్ నమోదు చేసుకొని ఈ కింది లింకు ద్వారా చేయించుకోవాలన్నారు. https//lvgs harin/vscreg-istration/index.jsp సూచించారు మరిన్ని వివరాలకు 949 36 10 699,7674859427, 9963658630 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఆర్టీసీ బుకింగ్ ఏజెంట్స్ ఆన్లైన్ నందు గాని రిజర్వేషన్ కౌంటర్ వద్ద గాని టికెట్లు బుక్ చేసుకోవాలని డిఎం తెలిపారు.

డయాలసిస్ సెంటర్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పరలో ప్రారంభం కామన్న కిడ్నీ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరిశీలించారు. వైద్యశాలలోని బ్లడ్ బ్యాంక్ భవనంలో జరుగుతున్న డయాలసిస్ కేంద్రం పనులను పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ప్రకటించినట్లుగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ డయాలసిస్ సెంటర్ ప్రారంభమైతే దివిసీమ ప్రాంత డయాలసిస్ పేషెంట్లు గుంటూరు విజయవాడ లాంటి దూరప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సిన అవసరం ఇకపై ఉండదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అయితే స్థల పరిశీలన కారణంగా కొంత ఆలస్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందని చెప్పారు కోవిడ్ సందర్భంలో ఏర్పాటు చేసిన కోవిడ్ సెంటర్ ఎందరో ప్రాణాలను కాపాడిందని అదేవిధంగా ఈ డయాలసిస్ సెంటర్ కూడా ఎంతో మంది డయాలసిస్ పేషెంట్లకు వరం లాంటిది అన్నారు. కాగా డయాలసిస్ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయని త్వరలోనే కిడ్నీ డయాలసిస్ సెంటర్ ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమం లో వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ జై కుమార్. ఎంపీపీ దొంగల సుమతి దేవి. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ. సర్పంచ్ గోరుముచ్చు ఉమా. మాజీ సర్పంచ్ నలుకుర్తి పథ్వి రాజు. వైద్యశాల డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు

పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

నేడు కలెక్టరేట్లో 'స్పందన' కార్యక్రమం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

పెదపారుపూడిలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మానిఫెస్టోపై మండల కేంద్రమైన పెదపారపుడి గ్రామంలో వర్ల కుమార్ రాజా ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. సంపద సష్టి, రాష్ట్ర అభవద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని తెలియజేశారు. మహిళా శక్తిని గౌరవించే మహాశక్తి, అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు,లి లిఉచిత బస్సు ప్రయాణం, యువతకు తోడుగా నిలిచే యువగళం, బీసీల రక్షణ చట్టం, పూర్ టురిచ్ పథకం ద్వారా రాష్ట్ర అభవద్ధికి రూపొందించిన ప్రణాళికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చాలాసాని రమేష్ చౌదరి (చంటి), మండల కార్యదర్శి మసీముక్కు రాంబాబు గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా , చప్పిడి కిషోర్ , నాగనబోయన గాంధీ చెరుకూరి విజయ్ కుమార్ , సుంకర రమేష్ బాబు సాయిల వాసు , బొమ్మనబోయన వెంకటేశ్వరావు , అంగిరేకుల రమణ అంగిరేకుల రామకష్ణనాగనబోయన శ్రీనివాసరావు కంభం నాని పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - మొవ్వ : మేకా సాయితరుణ్ మెమోరియల్ ట్రస్ట్, విజయవాడ కామినేని హాస్పిటల్ ,ఎన్టీఆర్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. మొవ్వ మండలం కోసూరు జడ్పీ పాఠశాల ఆవరణలో ఆదివారం జనరల్ మెడిసిన్, బిపి ,షుమారు ,గుండె,తదితర వ్యాదులకు సంభందించి నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో 120 మందికి పైగా హాజరై వైద్య సేవలందుకున్నారు.విజయవాడ కామినేని హాస్పిటల్ కు చెందిన వైద్యనిపుణులు జీవన్ రోగులను పరీక్షించి అవసరమైన వారికి తమ సిబ్బందితో అక్కడికక్కడే ఇసిజి ,షుగర్ పరీక్షలు జరిపించారు.దీర్ఘకాలిక వ్యాదుగ్రస్తులకు నెలకు సరిపడా,సాదారణ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మోతాదులో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అహారనియమాలు ,వ్యాయామంపై డాక్టర్ జీవన్ అవగాహన కల్పించారు. మేకా సాయితరుణ్ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు మేకా మధుబింధు ,సాయిమనోజ్ ,కామినేని హాస్పిటల్ ,ఎన్టీఆర్ ట్రస్ట్ లకు చెందిన టి.కిషన్ ,ఎస్.దాశరథి ,బి.గోపి కష్ణ, సిహెచ్. శ్రీలక్ష్మి తదితరులు వైద్య శిభిరంలో సేవలందించారు.

రేషన్ బియ్యం సీజ్

ప్రజాశక్తి -ఉయ్యూరు : ఉయ్యూరు మండల పరిధి కాటూరులో శ్రీ విజయహారిణి ట్రేడర్స్ రైస్ మిల్లులో దాచి ఉంచిన 99 బస్తాల (2730 కిలోలు) పీడీఎస్ బియ్యం సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దా ర్ మాదల లావణ్య శనివారం రాత్రి సీజ్ చేశారు. మిల్లులో పిడిఎస్ బియ్యం దాచి ఉంచారన్న సమాచారం మేర తనిఖీ చేయగా 99 బస్తాలు బియ్యం ఉన్నట్టు కనుగొని వాటిని సీజ్ చేసి రైస్ మిల్లు నిర్వహిస్తున్న చెన్నుబోయిన కోటేశ్వరరావుపై రూరల్ పోలీ స్ స్టేషన్లో చేసిన ఫిర్యాదుమే కేసునమోదు చేసినట్టు తెలిపారు.

వాలంటీర్‌కు ప్రవీణ్‌ప్రకాష్ అభినందన

ప్రజాశక్తి - గుడివాడ : వంద శాతం అక్షరాస్యత సాధనలో తన వంతు కృషిచేసి జిఈఆర్ బ్యాడ్జ్ పొందిన ఓ వాలంటీర్ను వారి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి అభినందించిన అరుదైన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం రాత్రి రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తన పర్యటనలో భాగంగా గుడివాడ మున్సిపల్ పట్టణంలోని 28వ వార్డు బేతవోలు-2 సచివాలయం లో వాలంటీర్ గా పనిచేస్తున్న ఎంద్రపు కల్పన ఇంటికి వెళ్లి ఆమెను అభినందించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ఈనేపథ్యంలో వార్డు వాలంటీర్ కల్పన తన క్లస్టర్ పరిధిలో ఉన్న 21 మంది 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలందరినీ నూటికి నూరు శాతం పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ చేసినందుకు గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జి ఈ ఆర్)బ్యాడ్జ్ లభించింది. ఈ విషయం ఆన్లైన్లో గమనించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆమె ఇంటికి వెళ్లి ఆమె ఎన్రోల్మెంట్ చేసిన విధానాన్ని, ఎవరెవరు ఎక్కడ, ఏమి చదువుతున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వివరాలతో సంతప్తి చెందిన కార్యదర్శి ఆమెను అభినందించారు. ఆమె కుటుంబ సభ్యులతో కలిసి వారు ఫోటో దిగారు. దీంతో వాలంటీర్ సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. తనలాంటి వాలంటీర్లు చేసే పనిని కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి అభినందిస్తారా అని ఆశ్చర్యపోయింది. తన ఇంటికి వచ్చి తనను అభినందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇది మరెందరో తన లాంటి వాలంటీర్లు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రాన్ని నూరు శాతం అక్షరాస్యత సాధించుటలో పాఠశాల విద్య కార్యదర్శి చేస్తున్న అవిశ్రాంత కషికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తమ వంతు మద్దతు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా, మున్సిపల్ కమిషనర్ బి మురళీకష్ణ పాల్గొన్నారు.

వాలంటీర్ ను అభినందిస్తున్న ప్రవీణ్ ప్రకాష్

మిద్దె సాగుతో పర్యావరణ పరిరక్షణ

- ఎంబివికె మేనేజ్‌మెంట్ కమిటీ కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : పర్యావరణ పరిరక్షణలో మిద్దె సాగుతో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఎంబివికె మేనేజ్‌మెంట్ కమిటీ కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ అన్నారు. విజయవాడ రాఘవయ్య పార్కు వద్ద నున్న బాలోత్సవ భవన్‌లో ఒక భూమి-ఒకటే జీవితం గార్డెన్ (ఒన్ ఎర్త్-ఒన్ లైఫ్ గార్డెన్ సీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నగర ప్రజలకు విత్తనాలు మొక్కల పంపిణీ కార్యక్రమం ఆదివారం పెద్ద ఎత్తున జరిగింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్పందన లభించింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ మట్టి లేనిదే మానవ మనుగడ లేదన్నారు. మట్టి నుంచి దూరమై సిమెంట్ రోడ్లపైన నడుస్తూ, కాంక్రీట్ జంగిల్ మధ్య నివసిస్తూ స్వచ్ఛమైన ప్రకృతి శోభను ఆస్వాదించలేకపోతున్న మనిషికి మిద్దె తోటలు ఒకింత ఊరటనిచ్చాయన్నారు. మళ్లీ మట్టితో అనుబంధాన్ని పెంచుతున్నాయన్నారు. పట్టణాల్లో గాలి నాణ్యతను మెరుగుపరుస్తాయన్నారు. గ్రీన్‌హౌస్ ఉద్గారాలను తగ్గిస్తా యన్నారు. పక్షులు, తేనెటీగలు, ఇతర పరాగ సంపర్కాలకు ఆవాసాలుగా మారడంతో పాటు జీవవైవిధ్యాన్ని ప్రోత్సహిస్తున్నా యన్నారు. సేంద్రియ పద్ధతిలో పెరటితోట, మిద్దె తోటల్లో ఆకుకూరలు, కాయగూరలు, పూలు, పండ్లు సైతం పండిస్తున్నారన్నారు. మిద్దెతోటలను సాగుతో ఎండలు తగ్గి, వర్షాలు పడుతున్నాయన్నారు. రసాయనిక ఎరువుల వల్ల ఎదురయ్యే సమస్యల నుంచి కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. మిద్దె తోటల వల్ల భవనాల పైకప్పు జీవిత కాలం కూడా పెరుగుతుందన్నారు. ఎంతటి వేసవిలోనైనా ఇంటి లోపల చల్లగా వుంటుందని నిపుణులు చెబుతున్నారన్నారు. మిద్దెతోటల పెంపకంతో శరీరానికి మంచి వ్యాయామం, ఆర్థిక వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె బాధ్యులు కె.స్వరూపరాణి, యు.వి.రామరాజు, టి.క్రాంతికిరణ్, ఒన్ ఎర్త్-ఒన్ లైఫ్ గార్డెన్ సీడ్ బ్యాంక్ నిర్వాహకురాలు ఏలూరి లీలాకుమారి, ఎ.శ్యామ్‌ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని సిపిఎం నిరసన

ప్రజాశక్తి - వన్ టౌన్ : స్థానిక 50వ డివిజన్ మహంతిపురం ఖాదర్ సెంటర్లో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ ఆదివారం సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు జి ఆదిలక్ష్మి , 50 వ డివిజన్ కార్పొరేటర్ బి. సత్యబాబు అధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందిపప్పు ,టమాట 120, పచ్చిమిర్చి 125, అల్లం 280 బియ్యం కిలోకి పది రూపాయలు పెంపుదలతోపాటు పాల రేట్లు కూడా పెరగడంతో ధరల మంటల్లో సామాన్యుడు కాలిపోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలకులు వెంటనే ధరల అదుపుకు చర్యలు తీసుకోవాలని, ధరలు తగ్గించే వరకు సిపిఎం ప్రజా పోరాటాలను ముందుకు తీసుకెళ్తుందని, అందుకు ప్రజలందరూ పోరాటాలులో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ధరల మంటల్లో సామాన్యుల్ని ఇబ్బంది పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే. సూరిబాబు, నగర కమిటీ సభ్యులు రాజు, డివిజన్ నాయకులు కే . నాని సిహెచ్ దుర్గారావు, గాదె సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఆషాడ సారె సమర్పణ

ప్రజాశక్తి-వన్‌టౌన్ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ కు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి అధ్వర్యంలో పెద్ద యెత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి అషాడ మాస సారే సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ మహిళలు పాల్గొని అమ్మవారికి ఆషాఢ మాస సారే సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. లోక కల్యాణం కోసం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని చేతి వత్తులు అభివద్ధి చెందాలని ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలకు మరింత అభివద్ధి సంక్షేమ పథకాలు అందించే శక్తి కలగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు జే.సి.ప్రసాద్,ఖజానా వెంకట శేషయ్య, మెడపి ప్రసాద్,సున్నం మల్లికార్జున్, జవ్వాది సుదీర్, బ్రాంహం ,సున్నపు బ్రమారాంభ,వేముల రేణుక పాల్గొన్నారు.

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం పల్లగిరి గట్టుపై గాల త్రిశక్తి నిలయంలో వున్న శ్రీ కనకదుర్గ,శ్రీ కనకమహాలక్ష్మి,శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు ఆషాడపు సారే పాల పొంగళ్ళతో బోనాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ ఆషాడపు సార కార్యక్రమంలో ముత్తైదువులు పాల్గొని అమ్మవారి సన్నిధిలో పాలపొంగళ్ళు చేసి బోనాలు సమర్పించారు.అర్చకులు రాజేష్ శర్మ భక్తులచే సామూహిక కుంకుమార్చన చేయించారు.

రహదారుల అభివృద్ధికి రూ.6.80కోట్లు మంజూరు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను కషితో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రధాన రహదారులకు 6 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. దానిలో భాగంగా షేర్ మహమ్మద్ పేట నుండి గంద్రాయి ప్రధాన రహదారుల నిర్మాణనికి 2 కోట్ల 50 లక్షల రూపాయలు, అనిగండ్లపాడు నుండి గుమ్మడిదూరు రోడ్డుకు 1 కోటి 20 లక్షల రూపాయలు, శివపురం నుండి అనిగండ్లపాడు 1 కోటి రూపాయలు, పెనుగంచిప్రోలు నుండి వేమవరం 1 కోటి 50 లక్షలు రూపాయలు, జగ్గయ్యపేట బైపాస్ రోడ్డుకు 60 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మరొక మూడు, నాలుగు మాసాలలో ఈ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందని ఉదయభాను కార్యాలయం ప్రతినిధి తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలంలోని లింగాలపాడు గ్రామంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ స్వచ్ఛ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. నందిగామ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగకరమైన ఎన్నో సేవలు అందించడం, స్వయం ఉపాధి శిక్షణ, పేదలకు చేయూత, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వాటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లినేని పద్మజ, ఎంపిటీసీ గరిమిడి నరసింహారావు, శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ పారుపల్లి హరిబాబు, బొల్లినేని శ్రీనివాసరావు, సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు కొమరగిరి శ్యామ్ ప్రసాద్, ఉప్పుటూరి వాసుదేవరావు, టి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు .

పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : ఏలూరులో వారాహి యాత్ర సభకు వెళ్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ జాతీయ రహదారిపై ఆదివారం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. జనసేన పార్టీ జిల్లా నాయకులు చలమచెట్టి రమేష్ ఆధ్వర్యంలో భారీగా చేరుకున్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు హడావిడి చేశారు. మూడు కిలోమీటర్ల వరకు పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ స్వాగతం ర్యాలీలో జనసేన కార్యకర్తల బైకును కారు ఢీకొంది. నలుగురు జనసేన కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. 108 అంబు లెన్స్‌లో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

అర్బన్ హెల్త్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఈనెల 11వ తేదీన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని జగ్గయ్యపేట పట్టణంలో పలు అభివద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్స వానికి విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం పట్టణంలోని బలుసుపాడు రోడ్డులోని జగనన్న కాలనీ నందు 90 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన అర్బన్ హెల్త్ సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ నెల 11వ తేదీన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జగ్గయ్యపేట పట్టణంలో పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారని తెలిపారు. పట్టణంలో రెండు చోట్ల 90 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అర్బన్ హెల్త్ సెంటర్లను మరియు 3 కోట్ల రూపాయలతో ప్రభుత్వ హాస్పిటల్ నందు అదనపు భవన నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీ లోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, మున్సిపల్ డీ ఈ శివ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 23వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైఫిల్ షూటింగ్ ఛాంపియన్షిప్ ఎస్ఎటిఎస్ షూటింగ్ రేంజ్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర రైఫిల్ షూటింగ్ ఛాంపియన్షిప్లో ఇబ్రహీంపట్నం ఈఓ పిఆర్ఆర్‌డి మనోజ్ కు ఓపెన్ సైట్ 50 మీటర్ల రోజుల్లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ మెడల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షులు సలీలిత్ మరియు జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు సిబ్బంది ఆయన అభినందించారు.

పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఏపీఆర్టీఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీ ఆర్టీఏ ఇబ్రహీంపట్నం కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఈపీఎఫ్ 95 పెన్షనర్ల కు కనీస పెన్షన్ డిఆర్ఓ తో కూడిన కనీస పెన్షన్ రూ 9నేలు అందరికీ హయ్యర్ ఆప్షన్స్ పెన్షన్ వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు. ఇందులో భాగంగా 150 ఉత్తరాల సేకరించి పోస్ట్ చేశారు ఈ కార్యక్రమానికి మండల ఏపీఆర్పిఎ అధ్యక్ష కార్యదర్శులు ఎంబాబ్జీ స్వామిదాసు మరియు కామేశ్వరరావు వెంకటేశ్వరరావు ఆర్ఆర్బీ కష్ణారావు మల్లేశ్వరరావు ఎస్.కె హుస్సేన్ బాలస్వామి పాల్గొన్నారు

25 వరకు ఫీజు చెల్లింపు

ప్రజాశక్తి - తిరువూరు : దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై వారు సెప్టెంబర్ 9,10 తేదీల్లో నిర్వహించే ప్రాథమిక, మద్యమ, రాష్ట్ర, ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలకు ఫీజులు చెల్లించడానికి ఈ నెల15 ఆఖరి తేదీ కాగా, జులై 25 వరకు అపరాధ రుసుంతో చెల్లించవచ్చుని ప్రథమ శ్రేణి హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ తెలిపారు. పరీక్షలకు హాజరు కావల్సిన విద్యార్థులు 944084 8924 నెంబర్ ను సంప్రదించవచ్చుని తెలిపారు.

మాతృభాష అభివృద్ధికి కృషి అభినందనీయం

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞానవేదిక ప్రతినిధి ఎం.రాంప్రదీప్ ఒకవైపు ఆంగ్ల భాషలో విద్యార్థులకు బోధన చేస్తూనే, మరోవైపు అమ్మ భాషలో రచనలు చేస్తూ, మాతభాష అభివద్ధికి విశేష కృషి చేయడం అభినందనీయమని జడ్పీటీసీ వై.రామచంద్రారెడ్డి అన్నారు. తెలుగు భాషా వికాసానికి రాంప్రదీప్ చేస్తున్న కషిని గుర్తి స్తూ రాష్ట్ర తెలుగు ఆధ్యాపకుల సంఘం జారీ చేసిన ప్రశంసాపత్రాన్ని జడ్పీటిసి ఆయ నకు ఆదివారం అందజేసి అభినందించారు. ఇదే తరహా కషిని భవిష్యత్తులో కూడా కొన సాగించాలని ఈసందర్భంగా రాం ప్రదీప్ ను జడ్పీటిసి కోరారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

ప్రజాశక్తి-గన్నవరం

రోటరీ క్లబ్ గన్నవరం అధ్యక్షులు జాస్తి విజయ భూషణ్ కుమార్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లనపల్లిలో ఆదివారం మొక్కలు నాటారు. సీనియర్ రొటేరియన్లు చింతపల్లి సీతారామయ్య, గన్నే వెంకట్రావు, గ్రామ సర్పంచ్ గణపరపు శాంతి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు ప్రసాద్,రోటరీ ప్రెసిడెంట్ చిమటా రామారావు,రొటేరియన్ నర్రా సీతారామారావు తదితరులు మొక్కలను నాటారు. జాస్తి విజయ భూషణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాలయాలు,ఆవాస ప్రాంతాలు పచ్చని వనాలుగా తీర్చిదిద్దబడాలనీ పేర్కొన్నారు. వన సంరక్షణంలో విద్యార్థులకు పోటీలను నిర్వహించి, తగిన ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని విద్యార్థులకు సూచించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాంఘిక సంక్షేమ వసతి గృహ వార్డెన్ డానియెల్, సిఆర్‌పి కె.మోహనరావు, చిమటా రామారావు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు



ఎమ్మెల్యే కొడాలి నానికి అమ్మవారి పటాన్ని అందజేస్తున్న చైర్మన్, ఇఒలు

కొండాలమ్మకు ఆషాడ సారె

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు, పేదల కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుటుంబం సుభిక్షంగా ఉండాలని గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని ఆకాంక్షించారు. గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానంలో జరుగుతున్న ఆషాఢమాస ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని ఆదివారం పాల్గొని అమ్మవారికి సారెను సమర్పించారు. తొలుత ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికి దేవాదాయ శాఖ అధికారులు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఆషాడసారెను శిరస్సుపై పెట్టుకుని, దేవస్థానం గర్భగుడి చుట్టూ నాని ప్రదక్షణలు చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి ఆషాడసారెను సమర్పించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేయగా, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు , చైర్మన్ శేషం గోపి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆయనను సత్కరించి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కొండలమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న ఆషాడ మాసోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, ధర్మకర్తల మండలి సభ్యులు,ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, మండల వైసిపి నాయకులు కోటప్రోలు నాగు, బాడిగ నాని, భక్తులు, మండల వైసీపీ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

పెదపారుపూడి ఎంపిపి గోగం సురేష్

పెదపారుపూడి : గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పెదపారుపూడి ఎంపీపీ గోగం సురేష్ కోరారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పెదపారుపూడి మండలంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. జగనన్న కాలనీ లేఅవుట్లో గృహ నిర్మాణం పనులు పూర్తి చేయడంలో శ్రద్ధ వహించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో మండల అధికారులు తరచూ సమీక్షిస్తూ గృహ నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తిచేసేలా పర్యవేక్షించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని రకాల ధృవీకరణ పత్రాలు సులభంగా అందుతున్నాయన్నారు. అమ్మఒడి, చేయూత, నాడు-నేడు, జగనన్న పాల వెల్లువ, జగనన్న విద్యా కానుక, విద్యాదీవెన, వైయస్సార్ బీమా, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ తదితర పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పెదపారుపూడి ఎంపిడిఒ, తహశీల్దార్, హౌసింగ్ ఎఇలు నిరంతరం గృహ నిర్మాణాలను పూర్తిచేయటానికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధిలో జరుగుతున్న క్యాంపులను ప్రతిరోజూ వందలాదిగా ప్రజానీకం వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకుంటున్నారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టారన్నారు.

కళా, సాహితీ ముద్దుబిడ్డ 'వేమూరి'

- సమాజ రుగ్మతలను రూపుమాపే కృషిలో జాన్సన్‌బాబు పయనం

ఆరు అడుగుల విగ్రహం..మాటలో గాంభీర్యం....బాషలో మాధుర్యం..నటనారంగంలో వినూత్న శైలి...ఇటు కళాపోషణలోనూ, ఇటు సాహిత్యరంగంలోనూ తిరుగులేని ధృవతారగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి వేమూరి జాన్సన్‌బాబు(బాజ్జీ). ఓ వైపు ఉపాధ్యాయ వృత్తిలో కెనడియన్ సర్కార్ బాప్టిస్ట్ మిషన్ (సిబిసిఎన్‌సి) పాఠశాలలో పనిచేస్తూ ఎందరో విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దు తున్నారు. సాహితీ వేత్తగా... కళాకారుడిగా విభిన్న అంశాల్లో ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. సమాజంలోని అంశాలను ఇతి వృత్తంగా తీసుకుని వాటిపై పరిశోధనలు చేస్తూ ఫలితాలను సాధిస్తూ ముందుకు సాగు తున్నారు. విభిన్న కళారూపాలను ప్రదర్శిం చటం ద్వారా ఆ కళలో కూడా విశేషమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పలు వురు ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల చేత శభాష్ అనిపిం చుకుంటున్నారు. ఓ వైపు విద్యారంగంలో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ మరో వైపు సాహిత్య రంగ విలీనాకాశంలో తన ప్రస్థానాన్ని అత్యంత హుందాగా కొనసా గిస్తున్నారు. కళాకారుడిగా రాణిస్తున్నారు వేమూరి జాన్సన్‌బాబు. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే లక్షణం ఆయనది. సుదీర్ఘ కళా, సాహితీ ప్రయాణంలో ఎందరి నుంచో ప్రశంసలు, మన్ననలను పొందు తున్నారు. ఇటు విద్యా రంగంలోనూ సరికొత్తగా రాణిస్తూ గ్రామీణ పేద విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : చిన్నతనం నుంచి కమ్యూనిస్టు భావజాలం జాన్సన్‌పై ప్రభావం చూపింది. ఆనాడు గన్నవరం నియోజకవర్గం పరిధిలో కాటూరు ఉండేది. అప్పట్లో దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గ్రామానికి వచ్చిన సమయంలో రెండుసార్లు ఆయన ప్రసంగాలు విని ఉత్తేజం పొందారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆరోజుల్లో ఆలపించిన గేయాలు, కళారూపాలు ఎంతో ప్రభావాన్ని చూపాయి. ప్రజానాట్యమండలి నేత గాద్దె సుబ్బారెడ్డితో ఆయనకు మంచి అనుబంధం ఉంది. సాంఘిక నాటికల్లో ప్రజారాజ్యం (జంధ్యాల రచన)లో నిర్మల్‌కుమార్ బాధితుడి పాత్రలో నటించి ప్రజలను మెప్పించారు. గ్రామకరణాలు, మునుసుబుల పెత్తందారీతనంతో ప్రజలు ఏ విధంగా కళ్లకు కట్టినట్లుగా చూపించే వారు. ఎంఎల్‌ఎ నాటికలో ఏడుకొండలు పాత్రతో నటించి మెప్పించారు. ఇందులో విలన్ పాత్రతో సమాజంలో ప్రజాప్రతినిధులు ఏ విధంగా మోసం చేస్తున్నారనేది కళ్లకు కట్టినట్లుగా ఈ నాటికలో రక్తికట్టించారు. యమధర్మరాజు, క్రైం భాష, కోడె నాగు, రాముడు-రంగడు, ముగ్గురూ ముగ్గురే వంటి నాటకాల్లో నటించి కళాభిమానుల నుంచి మన్ననలు అందుకున్నారు. సాంఘిక నాటకాల్లో పల్లెపడుచులో రంగయ్య, పూలరంగులో భుజంగరావు, కన్నీటి కాపురంలో రంగనాథం, చిల్లలకొట్టు చిట్టెమ్మలో పున్నయ్య పాత్రల్లో నటించారు.

కుటుంబ నేపథ్యం : 12-9-1964లో ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో వినోదరావు, సరోజిని దంపతులకు జన్మించారు. తండ్రి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. తల్లి స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. ప్రాథమిక విద్య సిబిసి ఎన్‌సిలో జరిగింది. 6 నుంచి 10 వరకూ కాటూరులోని కడియాల రాఘవయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తిచేశారు. ఆ తర్వాత దూర విద్యలో ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా బిఎ పూర్తిచేశారు. ఆ తర్వాత సోషల్, ఇంగ్లీషు ఉపాధ్యాయుడుగా ఇందుపల్లి, కలవపాముల, ముదునూరులో పనిచేశారు. ఇంకా కొనసాగుతున్నారు. ఆయన సతీమణి లక్ష్మి లెక్కలు మాస్టారుగా పనిచేస్తున్నారు. కుమారుడు ఇంజనీరింగ్, కుమార్తె ఎం.ఫార్మశీ పూర్తిచేశారు.

ఆటుపోట్లను ఎదుర్కొంటూ..ముందుకు సాగుతూ... : మనిషి తన జీవితంలో అనే అనుభవాలు, గుణపాఠాలు నేర్చు కుంటాడు. జీవితం నేర్పే పాఠాలు తన జీవన పురోగమనంలో ఉన్నత స్థానంలోకి ఎదగటానికి దోహదపడతాయి. జీవితంలో ఎదురయ్యే అనుభవాలు, సంఘటనలు వ్యక్తిగత జీవనానికి పరిపుష్టం చేస్తాయి. తన కోసమే జీవించే వారు కొందరైతే సమాజ హితం కోసం పనిచేసే వారు ఇంకొందరు ఉన్నారు. సొంత లాభం కొంత మానుకుని పొరుగు వాడికి సహాయ పడవోయ్ అన్న గురజాడ అప్పారావు మాటలను స్ధార్ధకం చేస్తూ కళా, సాహితీ రంగాల్లో సమాజ ఉద్ధరణ కోసం పనిచేస్తున్న విద్యావేత్త వేమూరి జాన్సన్‌బాబు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన గ్రామీణ పేదలకు విద్యా సుగంధాలను అందిస్తున్నారు. కళా రంగం ద్వారా సమాజ ఉద్ధరణకు నిరంతరం పాటుపడుతున్నారు. ఉయ్యూరు మండలం కాటూరు గ్రామానికి చెందిన ఆయన ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా దూర విద్యావిధానంలో బిఎ చదివారు. ఆయన మాట తీరు చూస్తే ఎవ్వరికైనా ఔరా అనాల్సిందే. కంచు కంఠం రక రకాల భాషల్లో మాట్లాడటం ఒక ఎత్తయితే, దానిని ఉచ్చారణ శ్రోతల మనస్సులకు హత్తుకు పోయేలా ప్రజెంట్ చేయటం ఆయన నైజం. మిమిక్రీ చేస్తే కార్యక్రమం అయ్యే వరకూ అందులో లీనమవ్వాల్సిందే. ఏకపాత్రాభినయం గురించి చెప్పాల్సిన అవసరం లేదు. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, సినిమా ప్రముఖులు ఇలా వ్యక్తులు ఎవరైనా వారి మాటలను ఒకసారి వింటే చాలు రెండోసారి అవే మాటలతో మిమిక్రీ చేసేస్తారు. ప్రాథమిక, ఉన్నత, కళాశాల విద్యార్థి దశలో ఆయన సినిమా, దేశభక్తి, అధ్యాత్మిక పాటలు పాటడం ద్వారా పలు బహుమతులు గెలుచుకున్నారు. తిరునాళ్లు, పండుగలు, పాఠశాల కళాశాల వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో ఏకపాత్రాభినయం ద్వారా అనేక ప్రదర్శనలు ఇచ్చారు.

నటలోనూ హరివిల్లులు : వేమూరి జాన్సన్‌బాబు (బాజ్జీ మాస్టారు) ఎక్కడ అడుగు పెడితే అక్కడ స్నేహ పరిమళాలు నవ్వుల హరివిల్లులు గుబాళిస్తాయి. పాట పడినా, వాటిలో లీనమై నటించినా, యాక్షన్ చేసినా హృదయానికి హత్తుకునేలా చేస్తారు. విషాధ సన్ని వేశాలు, సాంఘిక దురాచారాలు, కుటుంబ అను బంధాల విషయాలతో ఉండే సన్నివేశాల్లో ఆయన నటించి మెప్పించారు.

కళాకారుడిగా ప్రత్యేక గుర్తింపు : ఆయనలో మల్టీ పెర్‌ఫార్మెన్స్ ఉంది. మిమిక్రీ, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, రచయితగా సాంఘిక నాటకాలకు, నాటికలకు దర్శకుడిగా, స్టేజి యాంకర్‌గా, సామాజిక అంశాలపై స్పందించటం ద్వారా, సమాజ రుగ్మతలను రూపుమాపే కృషిలో ఉద్యమకారుడిగా, కళామతల్లి ముద్దుబిడ్డగా ఉయ్యూరు ప్రాంత ప్రజలకు సుపరిచితులుగా ఉన్నారు.

మిమిక్రీలో దిట్ట : కీర్తి శేషులు నందమూరి తారక రామారావు మాటలను దానవీర శూరకర్ణలోని ఆచార్య దేవ ఏమంటివి ఏమంటివి అన్న డైలాగును అదే పద్ధతిలో ఉచ్చరిస్తారు. ఎన్టీఆర్, ఎఎన్నార్, నాగార్జున, బాలకృష్ణ, జూనియర్ ఎన్‌టిఆర్, సూపర్ స్టార్ కృష్ణ, మోహన్ బాబు, చిరంజీవి, రామ్‌చరణ్, ప్రభాస్, వైఎస్ జగన్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కీర్తి శేషులు వైఎస్.రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్ ఇలా చాలా మంది ప్రముఖుల వాయిస్‌ను అనుకరిస్తూ ప్రేక్షకులను అలరిసు _న్నారు. అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయంతో పలుసార్లు అవార్డులు అందుకున్నారు.

వేమూరి జాన్సన్‌బాబును సత్కరిస్తున్న ప్రతినిధులు

మహిళా మార్ట్‌ను సందర్శించిన అధికారులు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలో డ్వాక్రా మహిళలు ఆధ్వర్యంలో నడుస్తున్న వైయస్సార్ చేయూత మహిళ మార్ట్‌ను ఆదివారం స్కోటెక్ టీం సభ్యులు జియో జాన్ ఢిల్లీ, చేయుత అడిషనల్ డైరెక్టర్ మహిత, బ్యాంకు లింకేజ్ డైరెక్టర్ కేశవ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ లు ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తుందన్నారు. ఈ మహిళా మార్ట్‌లు పక్క రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చేయూత మహిళ మార్ట్‌లలో 50 శాతం పైగా రాయితీ లభిస్తుందని తద్వారా మహిళల అభివద్ధికి మార్గం సుఖమవుతుందన్నారు. చేయూత మహిళ మార్ట్‌ల ముందు డిమార్ట్, స్మార్ట్ మార్ట్‌లు సైతం సరిరావని తెలిపారు. మహిళా చేయూత మార్ట్‌లో నాణ్యమైన నిత్యవసరసరు అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి మహిళా మార్ను ఢిల్లీలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న మహిళా మార్ట్ లు పలు రాష్ట్రాల అధికారాలను ఆకర్షిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ స్కోటెక్ టీం సభ్యులు జియో జాన్, చేయూత అడిషనల్ డైరెక్టర్ మహిత, బ్యాంక్ లింకేజ్ డైరెక్టరు కేశవ్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, డిపిఎం చేయుత పి.సోభరాణి, మనసా, ఎపియం భాస్కరరావు, మహిళా చేయుత మార్ట్ అధ్యక్షురాలు ముత్యల రోజరమణి, సెక్రెటరీ పుల్లమ్మ, కోశాధికారి పద్మావతి, సభ్యులు జంగరాణి, ఆదిలక్ష్మి జయలక్ష్మి శివపార్వతి, కళావతి, అరుణా, జానీబీ, లక్ష్మీ, పద్మావతి, సిసిలు యశోద నరసింహారావు పాల్గొన్నారు.

తీర్థయాత్రలకు వెళ్లి... మృత్యుఒడిలోకి..

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

అంతా కుటుంబ స్నేహితులు, తీర్థయాత్రలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. తిరుమల శ్రీవారిని, శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకోవాలనుకున్నారు. తిరుపతి దర్శనం సంపూర్ణంగా చేసుకున్నారు. ఇక శ్రీకాళహస్తీశ్వరుడ్ని దర్శించుకోవడానికి వెళుతుండగా విధి వక్రీకరించింది. మరికొద్దిసేపట్లో దైవ దర్శనం జరుగుతుందనగా మత్యువు లారీ రూపంలో ముంచుకొచ్చింది. ఈ ఘటనతో విజయవాడ బాలాజీనగర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. రెండు కుటుంబాల నుంచి ఏడుగురు తీర్థయాత్రకు వెళ్లగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఒకరు మాత్రమే ప్రాణాలతో బయట పడ్డారు.

అప్పటికప్పుడు అనుకుని..

తుంగల రమేష్ బాబు(48) ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటారు. మోపిదేవికి చెందిన ఆయన కొన్నాళ్ల క్రితం విజయవాడకు వచ్చి స్థిరపడ్డారు. ఆయన కుటుంబం బాలాజీనగర్ లో ఉన్న గరికిపాటి వారి వీధిలో బాలాజీ అపార్ట్మెంట్లో నివాసం ఉంటోంది. రమేష్ బాబు సతీమణి రాజ్యలక్ష్మి గహిణి, పెద్దకుమారుడు రేవంత్ బీటెక్ చదువుతున్నాడు. రెండో కుమారుడు భరత్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గుడివాడకు చెందిన పి. వెం కట నరసింహమూర్తి(47) బ్యాటరీ వర్క్ చేస్తుంటాడు. వత్తిరీత్యా విజయవాడలో స్థిరపడ్డాడు. ప్రస్తుతం కోటినగర్ లోని పోలీసులు కాలనీలో ఉం టున్నారు. ఆయన భార్య వెంకట రమణి గహిణి. కుమార్తె అక్షయ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ రెండు కుటుంబాలు కొన్నాళ్లుగా కలిసిమెలసి ఉంటున్నాయి. రమేష్ బాబు స్నేహితులతో కలిసి వారం క్రితం అరుణాచలం వెళ్లివచ్చారు. తర్వాత కొద్దిరోజుల క్రితం రెం డు కుటుంబాలు కలిసి తీర్థయాత్రలకు వెళ్లాలని నిర్ణయించుకున్నాయి. కారులో తిరుమలకు వెళ్లి అక్కడి నుంచి శ్రీకాళహస్తి దర్శనం చేసుకుని ఇం టికీ చేరుకోవాలని ప్రణాళిక వేసుకున్నారు. ఈ యాత్ర కోసం రమేష్ తన స్నేహితుడి కారును తీసుకున్నారు. ఈనెల ఏదో తేదీ రాత్రి పది గం టలకు రమేష్బాబు, భార్య రాజ్యలక్ష్మి, కుమారుడు భరత్, ఉయ్యూరుకు చెందిన రాజ్యలక్ష్మి అక్క జంధ్యాల శ్రీలతతోపాటు వెంకటనరసింహమూర్తి, భార్య వెంకట రమణి, కుమార్తె అక్షయ కలిసి తిరుమలకు బయలుదేరారు. శనివారం తిరుమలకు చేరుకున్నారు. అక్కడ ఆదివారం దర్శనానికి టోకెన్లు తీసుకున్నారు. శనివారం తిరుపతిలో ఉన్న ఆలయాలను దర్శించుకున్నారు. రమేష్ బాబు, రాజ్యలక్ష్మి పెద్ద కుమారుడు రేవంత్ పరీక్షలు కారణంగా యాత్రకు వెళ్లలేదు.

తిరుమల నుంచి శ్రీకాళహస్తికి.....

శనివారం రాత్రి తిరుపతిలో లాడ్జిలో బసచేసిన ఈ రెండు కుటుంబాలు ఆదివారం ఉదయం తిరుమల కొండపైకి వెళ్లాయి. ఏడుగురు శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం కారులో శ్రీకాళహస్తికి బయలుదేరారు. కారును రమేష్ బాబు నడుపుతున్నారు. కారు సరిగ్గా శ్రీకాళహస్తి ముఖద్వారం వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టారు. ఈ ఘటనలో రమేష్బాబు, ఆయన భార్య రాజ్యలక్ష్మి, వెంకట నరసిం హమూర్తి, ఆయన భార్య వెంకటరమణి, కుమార్తె అక్షయ దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో రాజ్యలక్ష్మి సోదరు జంధ్యాల శ్రీలత చనిపోయారు. రమేష్బాబు, రాజ్యలక్ష్మి కుమారుడు భరత్ కు కాలు విరిగిపోయింది. అతడు రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విజయవాడ నుంచి బయలుదేరింది మొదలు శ్రీకాళహస్తి వెళ్లే వరకు రమేష్ బాబు ఒక్కరే కారు నడిపినట్టు తెలుస్తోంది. విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్టు చెబుతున్నారు.

పుట్టిన రోజు మర్నాడే మరణం

వెంకట నరసింహమూర్తి, వెంకటరమణ దంపతులకు అక్షయ ఏకైక కుమార్తె. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. తీర్థయాత్రల ను ంచి రాగానే హాస్టల్లో చేర్పించాలని తల్లిదండ్రులు నిర్ణయించారు. శనివారం అక్షయ పుట్టినరోజు. రెండు కుటుంబాలు ఆమె పుట్టినరోజు నాడు ఆనందంగా గడిపారు. తిరుపతిలోని స్థానిక ఆలయాలను దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి దర్శనం పూర్తయిన వెంటనే విజయవాడకు చేరుకోవాలనుకున్నారు. ఇంతలోనే ఘోరం జరిగింది. శనివారం పుట్టినరోజు జరుపుకున్న ఆమె ఆదివారం జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. రెండు కుటుంబాల నుంచి ఆరుగురు మరణించడంతో బాలాజీనగర్ లో విషాదఛాయలు అలముకున్నాయి. బంధులు, మిత్రులు బోరున రోధిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

యాసిడ్ దాడిలో ముగ్గురికి గాయాలు

తెల్లవారుజామున నిద్రిస్తున్న తిరుపతమ్మపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ దాడితో తిరుపతమ్మతో పాటు మోహిత్, సువర్ణ గాయపడ్డారు. నిందితుడు కంచికచర్ల పోలీస్‌స్టేషన్లో లొంగిపోయాడు. సంఘటన స్థలం వద్దకు చేరుకున్న ఏసిపి జనార్ధన్‌నాయుడు కేసు దర్యాప్తు చేపట్టారు.

యాసిడ్ దాడిలో గాయపడిన బాధితులను నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆదివారం ఆసుపత్రిలో పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీనిచ్చారు. నిందితునికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. అపరిచిత పరిచయాలతో మహిళాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో దిశ యాప్‌ను వినియోగించాలని కోరారు.

ఈ క్రాప్ నమోదుకు సన్నాహాలు

ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ క్రాప్ నమోదులో వ్యవసాయ అనుబంధ శాఖలను భాగస్వాములను చేశారు. వ్యవసాయ, ఉద్యానవన, సెరీకల్చర్, మత్స్య, పశుసంవర్ధక తదితర శాఖలకు ఇవే నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు.

సిసిఆర్‌సి ఉంటేనే కౌలు రైతుల నమోదు

అసలు భూమి లేకుండా భూమిని కౌలుకు తీసుకుని సాగుచేసే కౌలు రైతులు 1.31 లక్షల మంది ఉన్నారు. ఎకరం రెండెకరాలు సొంతపొలం ఉండి మరికొంత భూమిని కౌలుకు తీసుకుని సాగుచేసేవారు మరో 60వేల మంది ఉంటారని వ్యవసాయశాఖ అధికారుల అంచనా. అయితే 52 వేల మందికి ఈ ఏడాది క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డులు (సిసిఆర్‌సి)లు ఇవ్వాలని వ్యవసాయశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. సిసిఆర్‌సి ఉన్న కౌలు రైతుల వివరాలను మాత్రమే ఈ క్రాప్‌లో నమోదు చేస్తారు. మిగిలిన కౌలు రైతుల నమోదుకు అవకాశం లేదు. అసలు భూమి యజమాని వేలి ముద్ర వేయడం లేదా ఓటీపీ నెంబరు చెబితేనే ఈ- క్రాప్ లో పంటల వివరాలు నమోదు అవుతాయి.

రహదారుల నిర్మాణానికి సిఎంంఒ నిధులు

జరుగుతున్నాయి.తేలప్రోలు, ఉయ్యూరు, వల్లూరుపాలెం రోడ్డు, కౌతవరం, నిడుమోలు, ఐలూరు, మచిలీపట్నం-కమ్మవారి చెరువు వయా చిన్నాపురం రోడ్లుతోపాటు మరికొన్ని రోడ్లు వర్కులు కొంత మేర జరిగాయి. త్వరలోనే మిగిలిన వర్కులు పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: నూతన టెక్నాలజీతో రహదారులు నిర్మాణం చేస్తున్నారా?

జ: ప్రభుత్వం నూతన టెక్నాలజీతో రహదారులు నిర్మాణానికి సంబంధించి ఎంపిక చేసిన నాలుగు జిల్లాల్లో కృష్ణాజిల్లా ఒకటిగా ఉంది. ఈ విధానంలో పలు రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు కోరింది. రూ.133.70 కోట్లతో ఫుల్‌డెప్త రిక్లమేషన్ విధానంలో రహదారుల నిర్మాణానికి 13 వర్కులకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించాం. నిధులు విడుదలైన వెంటనే పనులు రహదారుల నిర్మాణాలను ప్రారంభిస్తాం.

మిన్నంటిన రోదనలు

స్వల్ప గాయాలతో బయట పడగా అతనిని శ్రీ కాళహస్తి ఏరియా ఆసుపత్రికి హుటాహుటీన తరలించి చికిత్స అందిస్తున్నారు. మృత్యువాత పడిన వారిలో తుంగల రమేష్‌బాబు (48), భార్య రాజ్యలక్ష్మి (40), రాజ్యలక్ష్మి సోదరి శ్రీలత (42), రాజ్యలక్ష్మి స్నేహితురాలు రమణ, ఆమె భర్త పి.మూర్తి, రమణి కుమార్తె అక్షయ వీరు ఆరుగురు మరణించారు. వీరితో పాటు రమేష్ కుమారుడు భరత్ ఇదేకారులో ఉండగా స్వల్ప గాయాలతో బయపటడ్డారు. రమేష్ పెద్ద కుమారుడు మాత్రం పరీక్షలు ఉండటంతో ఇంటి వద్దనే ఉన్నాడు. అయితే కుటుంబ సభ్యులు మరణించారనే వార్త తెలియడంతో పెద్ద కుమారుడు రేవంత్ తీవ్ర విషాధంలో ఉన్నారు. ఇదిలా ఉంటే వీరి కుటుంబ సభ్యులు కొంత మంది కాళహస్తిలో ప్రమాద వార్త తెలియగానే ఇక్కడ నుండి బయలుదేరి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

ఉయ్యూరు : శ్రీకాళహస్తి వద్ద ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఉయ్యూరుకు చెందిన శ్రీలత మృతి పట్ల స్థానికులు కన్నీటిపర్యంతమయ్యారు. ఫ్లోరా స్కూల్ సమీపాన ఆమె అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఓ కర్రీ పాయింట్‌లో వంట మనిషిగా పనిచేస్తున్నారు. భర్తతో విడిపోయి కుమారునితో కలిసి నివసిస్తున్నారు. శ్రీలత కష్టపడి కుమారుని బీటెక్ చదివిస్తున్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు విజయవాడలో ఉంటున్న చెల్లెలు రాజ్యలక్ష్మి, మరిది రమేశ్ ఇంటికి శుక్ర వారం సాయంత్రం వెళ్లినట్టు ఇరుగుపొరుగు వారు తెలిపారు. నలుగురితో కలుపు గోరుతనంగా ఉండే శ్రీలత దైవ దర్శనానికి వెళ్ళి రోడ్డు ప్రమాదంలో మతి చెందిందన్న వార్తను స్థానికులు నమ్మలేక పోతున్నారు. శ్రీలత కుమారుడు వంశీ గుడ్లవల్లేరు కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.

భీమా పరిహారం పంపిణీలో అవకతవకలు?

ప్రజాశక్తి-నందిగామ

వైఎస్ఆర్ పంటల భీమా పథకం అమలులో అవకతవకలు జరగటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టం జరిగినా భీమా పరిహారం అమలుచేయటంలో ప్రభుత్వం వివక్ష చూపుతుందని రైతులు వాపోతున్నారు. నామమాత్రంగా కొంత మంది రైతులకుమాత్రమే పంటల భీమా అమలైంది. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికను అనుగుణంగా పరిహారం రైతులకు అందలేదు. గత రెండు సంవ్సరాలుగా రైతులకు పరిహారం అందటంలో అన్యాయం జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో గత ఏడాది 20,997 మంది రైతులకు రూ.3.92 కోట్లు మాత్రమే భీమాపరిహారం అందిందిం. జిల్లాలో 40 వేల ఎకరాల్లో పత్తి సాగు ఉంది. కొద్ది మందిరైతులకు మాత్రమే పరిహారం అందింది. కొన్ని మండలాల్లో సగటు దిగుబడి తీసుకుని పరిహారానికి అనర్హులుగా చేయటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎన్‌టిఆర్ జిల్లాలో అకాల వర్షాలకు వాగుల వెంట ఉన్న వరి పైరు పూర్తిగా నీట మునిగింది. కాని కేవలం 11 లక్షలు మాత్రమే మంజూరు చేశారు.వరి దిగుబడి బాగా వచ్చాయని అధికారులు నివేదిక ఇవ్వటంలో మాగాణి రైతులకు నష్టం జరిగింది. మిరప రైతులకు ఊసే లేదు. గత ఏడాది ఖరీఫ్‌లో మిగిలిని రైతులకు కొద్ది మందికి మాత్రమే భీమా పరిహారం అందింది.

నందిగామ నియోజకవర్గంలో మిరప నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.18 వేలు ఇచ్చారు. 11,555 మంది రైతులకు అందింది. ఇంకా సగానికి పైగా రైతులకు పరిహారం అందలేదు. నందిగామ నియోజకవర్గంలో పత్తికి తప్ప మిగతా రైతులకు పరిహారం అందలేదు. ఎకరం వేసిన పత్తి రైతుకు రూ.999 పరిహారం ఇవ్వటం పట్ల కోనాయపాలెం గ్రామంలో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. మండలం యూనిట్‌గా తీసుకుని పంట కోత ప్రయోగాల ఆదారంగా పరిహారం అధికారులు ప్రకటించినట్లు చెప్పటం పట్ల రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. 2022-23 సంవత్సరానికి ఖరీఫ్‌లో నందిగామ నియోజకవర్గంలో 17,032 ఎకరాల్లో సాగు చేసిన 19,087 మంది రైతులకు రూ.3.92 కోట్లు పరిహారం మంజూరు చేసినట్లు అధికారులు తెలపటం జరిగింది. నందిగామ మండలంలో 18 ఆర్‌బికెలలో పత్తి సాగుచేసిన 4183 మంది రైతులకు 50 లక్షలు విడుదల చేశారు. గత ఖరీఫ్‌లో పత్తి సాగు చేసిన రైతులు అదిక వర్షాలు, గులాబీ రంగు పురుగుతో తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి ఆరుఎనిమిది క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. ఎకరానికి 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. ధర పెరుగుతుందని పత్తిని ఇళ్లలలో నిల్వ చేశారు. ధర పెరగక పోగా, పతనమై నష్టపోయారు. ప్రభుత్వం ఇచ్చిన భీమా పరిహారం ఎరువు కట్ట కొనడానికి కూడా సరిపోదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

' వైసిపి పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

బ్రాహ్మణులను నమ్మించి ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి బ్రాహ్మణుల ఉసురుపోసుకుంటోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో బ్రాహ్మణులకు అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఆదివారం మచిలీపట్నం భాస్కరపురంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం వేమూరి ఆనంద సూర్య మాట్లాడారు. బ్రాహ్మణులకు వైసీపీ ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాలలో చేసింది శూన్యమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.285 కోట్లను కేటాయించి ఆ నిధులు ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు, విదేశాలకు వెళ్లి చదువుకునే బ్రాహ్మణ విద్యార్థులకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించామన్నారు. నేటి వైసిపి ప్రభుత్వంలో విదేశాల్లో చదువుకునే బ్రాహ్మణ పేద విద్యార్థులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా భార్యా భర్తల ఇద్దరికీ పెన్షన్లు అందజేసిన ఘనత గత తెలుగుదేశం ప్రభుత్వానిదేన్నారు. పేద బ్రాహ్మణులు చనిపోతే వారి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దుచేసి బ్రాహ్మణుల ఉసురుపోసు కుంటోందన్నారు. అర్చకులకు వంశపారంపర్య వృత్తి తీసుకురావడానికి అప్పటిలో జీవో తయారు చేశారన్నారు. ఆ జీవోని వైసీపీ ప్రభుత్వం అమలు చేయకపోగా జగన్మోహన్ రెడ్డి గొప్ప పనిగా చెప్పుకోవడం వారి అవివేకమన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో వేదం చదువుకునే వేద విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తే చిన్న చూపు చూస్తోందని మండిపడ్డారు. బ్రాహ్మణ యువతను ప్రోత్సహించే విధంగా సబ్సిడీపై రుణాల అందజేసి వారి వ్యాపార అభివద్ధికి చంద్రబాబు కృషి చేస్తే జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణులకు గడిచిన నాలుగు సంవత్సరాలలో ఒక్క సబ్సిడీ రుణాలు కూడా ఇవ్వటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు ఏ ఆర్ కె మూర్తి, గన్నవరపు శ్రీనివాస్, గూడూరి వెంకట హనుమంతరావు, యనమండ్ర సత్య సీత రామ శర్మ, పివి ఫణి కుమార్, మోపర్తి సుబ్రమణ్యం, కాశీనాథుని సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కూలి డబ్బుల చెల్లింపుల్లో జాప్యంపై విచారణ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

'ఉపాధి కూలీలకు కూలి చెల్లింపుల్లో జాప్యం'పై ఈనెల ఎనిమిదో తేదీన ప్రజాశక్తి కృష్ణాజిల్లా మినీ ఎడిషన్‌లో ప్రచురితమైన కథనానికి ఉపాధి హాఈ పథకం కృష్ణాజిల్లా అంబుడ్స్ పర్సన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు స్పందించారు. ఉపాధి హామీ పథకం కూలి చెల్లింపులో జాప్యానికి సంబంధించిన ఆధారాలతో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గుడ్లవల్లేరు మండల ఉపాధి హామీ పథక కార్యాలయానికి హాజరుకావాలని కోరారు. ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తను సుమోటోగా స్వీకరిస్తూ గుడ్లవల్లేరు మండల కార్యాలయానికి తాను హాజరుకానున్నట్లు తెలిపారు. శేరి కల్వపూడి గ్రామం ఉపాధి హామీ వేజ్ సీకర్స్ (కూలీలు) సంబంధిత ఆధారాలు, అర్జీతో హాజరుకావాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథక అమల్లో ప్రధానంగా జాబ్ కార్డ్స్, వేతన జాప్యం, నిరుద్యోగ భృతికి సంబంధించిన సమస్యలు ఉంటే సెల్ : 78937 55794లో సంప్రదించాలని కోరారు.

జనంలోకి జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ

జనంలోకి జనసేన కార్యక్రమం పేరుతో గత తొమ్మిది రోజుల నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం పంచాయతీ పరిధిలోని సీతయ్యలంక గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తులత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు జనసేన అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా పార్టీ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు, ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు మునిపల్లి శ్రీలక్ష్మి లతోపాటు సీతా లంకకు చెందిన యువకులు మహిళలు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు

పువ్వాడ తిక్కన సోమయాజికి ఘన నివాళి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కవి పువ్వాడ తిక్కన సోమయాజి సంస్మరణ సభ స్థానిక ఆర్కే ప్యారడైజ్ లో ఆదివారం నిర్వహించారు.



వీడియోను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సోమయాజులు మంచి పండితుడే కాక స్నేహానికి గొప్ప నిర్వచనం అని తెలిపారు. పండిత వంశలో పుట్టిన కార్యనిర్వహణ దక్షుడని కొనియాడారు. పువ్వాడ విహారం పుస్తకం, పువ్వాడ శ్రీరామదాసు మువ్వ వేణు గోపాలస్వామి కీర్తనల వీడియో సభలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి ధనవంతాచారి, వసుధ బసవేశ్వరరావు, శ్రీమాన్ నారాయణ, పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, నిమ్మరాజు, విహారి, జీ వి పూర్ణ చందు, గుత్తి కొండ సుబ్బారావు, పువ్వాడ ఇందిరా దేవి, పువ్వాడ విఠల్, వేణు, శ్రీదేవి చింతలపాటి పూర్ణ చంద్రరావు, మురళి కష్ణ, భవిష్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం సూరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత

పాఠశాలకు దాతల సహకారంతో కంప్యూటర్, ప్రింటర్ ఏర్పాటు చేయబడింది. చుక్కపల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున చుక్కపల్లి సుధ పాఠశాలకు రూ.52 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్‌ను ప్రధానోపాధ్యాయులు కె. హరి శరణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారికి తజ్ఞతలు తెలిపారు.

చేనేతలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి ఘంటసాల

ఇటీవల విజయవాడలో ధర్మవరంకు చెందిన శశి, ఆనందు అనే చేనేతవస్త్ర వ్యాపారులను విజయవాడకు చెందిన ఆలయ సిల్క్స్ వస్త్ర వ్యాపారి కొట్టిన ఘటనను నిరసిస్తూ, దాడికి గురైన చేనేత వస్త్ర వ్యాపారులకు న్యాయం చేయాలని కోరుతూ ఘంటసాల చేనేత కార్మిక సంఘాలు ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో కోస్తా ఆంధ్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అందె జగదీష్, గుత్తికొండ సత్యనారాయణ కష్ణాజిల్లా పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి, ఉడత చిత్తరంజన్ సాయి అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శి, గోలి వెంకటాద్రి, శీలం వెంకటరావు, నందం వెంకటరత్నం డోగుపరి సుబ్బారావు, పోలన వాసు, నందం లక్ష్మి, నందం రోశమ్మ, గోదావరి వెంకటేశ్వరమ్మ, మొదలగు చేనేత కార్మికులు పాల్గొని ఖండించారు.

మాట్లాడుతున్న నాయకులు

పొదుపు పాటిస్తేనే జీవితం సుఖమయం

ఆర్థిక రంగ నిపుణులు ఎస్.భూషణం

ప్రజాశక్తి-పమిడిముక్కల

ప్రతిఒక్కరూ తమకు వచ్చే సంపాదనలో కొంత దాచుకోవటం ద్వారా భవిష్యత్తులో వచ్చే ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకోవచ్చునని భారతీయ జీవితభీమా సంస్థ (ఎల్ఐసి) ఉయ్యూరు బ్రాంచి ఏజెంట్ ఎస్.భూషణం చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. నేటి పొదుపే రేపటి జీవితానికి ఆసరాగా ఉండి ఆదుకుంటుందన్నారు. పిల్లల, యువత, మహిళలు, పెద్దవారికి భారతీయ జీవితభీమా సంస్థ (ఎల్ఐసి)లో పలు పథకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎల్ఐసీ మనీ బ్యాక్, పెన్షన్ స్కీమ్స్, చిల్డ్రన్స్ ప్లాన్స్, టర్మ్ ప్లాన్స్ వంటి పలు రకాల పాలసీలను ఆఫర్ చేస్తోందన్నారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఉద్యోగాలు వంటి ముఖ్యమైన సమాయాల్లో డబ్బులు అవసరమవుతుందన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఎల్ఐసి పాలసీలు తీసుకుంటే ఇలాంటి ఖర్చులను సులభంగా భరించొచ్చునన్నారు. జీవిత బీమాలో అగ్రసంస్థగా ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసి) ప్రజల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త పథకాలను తీసుకొస్తూ ఉందన్నారు. సాధారణ, ఆరోగ్య, జీవిత భీమా సదుపాయాలను అందజేస్తోందన్నారు. ప్రజలకు చేరవయ్యేందుకు వివిధ రకాల ప్రయోజనాలను అందిస్తోందన్నారు. తాజాగా సరికొత్త జీవిత బీమా ప్లాన్‌ను ఎల్ఐసి ధన్ వర్ష (ప్లాన్ 866) ప్లాన్‌ను తీసుకొచ్చిందన్నారు. ఇది క్లోజ్-ఎండెడ్ పథకంగా ఉందని చెప్పారు. ఎల్ఐసీ ధన్ వర్ష ప్లాన్, నాన్-లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, ఇండివిద్యువల్, సేవింగ్స్, సింగిల్ ప్రీమియం లైఫ్ ఇన్సూరెన్స్ పథకమని చెప్పారు. ఇది పాలసీదారులకు రక్షణను, పొదుపును రెండింటిని అందిస్తుందని వివరించారు. ఎవరైనా ధనవర్ష పథకం తీసుకున్నాక పాలసీ టర్మ్‌లో మరణిస్తే ఆయన లేదా ఆమె కుటుంబానికి నగదు సాయాన్ని అందించనుందన్నారు. ఈ పాలసీ మెచ్యూరిటీ సమయంలో గ్యారెంటీడ్ లంప్ సమ్ పేమెంట్‌ను ఇది అందిస్తోందనానరు. ఈ పాలసీని తీసుకున్న తర్వాత యాక్సిడెంట్‌లో పాలసీదారుడు మరణిస్తే లంప్‌సమ్‌లో డబ్బులను చెల్లిస్తుందన్నారు. ఒకవేళ ఆ ప్రమాదం వల్ల శాశ్వతంగా అంగవైకల్యం పొందితే.. యాక్సిడెంట్ ప్రయోజనాల కింద అందించే మొత్తాన్ని పదేళ్ల పాటు నెలవారీ వాయిదాల్లో చెల్లిస్తుందన్నారు. ఈ పాలసీ తీసుకునేందుకు కనీస వయసు 18 ఏళ్లు ఉండాలన్నారు. కనీసం రూ.1.25 లక్షలు పాలసీ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గరిష్ట పరిమితి అంటూ ఏమీ లేదు. ఇది సింగిల్ ప్రీమియం పాలసీ అని, ఒకేసారి డబ్బులు కట్టాల్సి ఉంటుందన్నారు. ఈ పాలసీపై లోన్ కూడా తీసుకోవచ్చునన్నారు. పదేళ్ల పాలసీకి అయితే ఆప్షన్ 1 కింద 70 శాతం, ఆప్షన్ 2 కింద 60 శాతం లోన్ తీసుకోవచ్చునని చెప్పారు. 15 ఏళ్ల పాలసీకి అయితే ఆప్షన్ 1 కింద 60 శాతం, ఆప్షన్ 2 కింద 50 శాతం వరకు రుణం పొందొచ్చునని వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం

అవినీతికి నిలయమైని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని సిపిఐ రాష్ట సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు కోరారు. గన్నవరంలోని రాయ్ నగర్ కళ్యాణ మండపంలో సిపిఐ కృష్ణాజిల్లా కౌన్సిల్ సభ్యులు, శాఖ కార్యదర్శుల రెండు రోజులు రాజకీయ శిక్షణా తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తూ దేశ సంపదను కొంత మంది కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో రూ.1.50 లక్షల కోట్లు అప్పులు చేసి దేశాన్ని దివాళా తీయించిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో పేద, మధ్య తరగతి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలతో ప్రజానీకం కకావికలమవుతున్నారన్నారు. సిఎం వైఎస్ జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారన్నారు. విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గద్దం కొటేశ్వరవు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తోందని విమర్శించారు. రాబోయేరోజుల్లో బిజెపి వ్యతిరేకంగా అందరూ సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య, వాసుదేవరావు, సురేంద్ర బెనర్జీ, మెరుగు విజయకుమార్, పెద్దు నిర్మలాదేవి, ఇఎం రత్న కుమారి, ఆర్.పిచ్చయ్య, పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలను నియంత్రించాలి : సిపిఎం

వాంబేకాలనీలో నిరసన తెలుపుతున్న ప్రజలు

ప్రజాశక్తి-సింగ్‌నగర్

పెరుగుతున్న ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ వాంబేకాలనీ డి బ్లాక్, 61వ డివిజన్ తుపాకుల రామకష్ణయ్య పార్క్ వద్ద ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కూరగాయలు మెడలో వేసుకుని, పెరిగిన విద్యుత్ బిల్లులను చూపిస్తూ ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతూ పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నాయన్నారు. టమాటా కోసం క్యూ కట్టాల్సిన పరిస్థితికి వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పెరిగిన కరెంటు ఛార్జీలు తట్టుకోలేక ఎలక్ట్రానిక్ వస్తువులు రోడ్డు మీద పడేయాల్సి వస్తుందన్నారు. ఇంటింటికి తిరిగి చెత్త పన్ను బలవంతపు వసూళ్లు చేస్తున్న వారు తక్కువ ధరలకు కూరగాయలు ఇంటింటికి ఇవ్వలేరా అని ప్రశ్నించారు. కార్పొరేట్ల ఖజానాలోకి లక్షల కోట్ల రూపాయలు చేరే విధంగా ప్రభుత్వాలు రాయితీలు కల్పిస్తున్నాయని విమర్శించారు. గడపగడపకు వస్తున్న ప్రజాప్రతినిధులను ధరలపైన, భారాలపైన ప్రశ్నించాలన్నారు. పెరిగిన ధరలు తగ్గించే వరకు ప్రజల పక్షాన సిపిఎం పోరాడుతుందన్నారు. రేషన్ డిపోల ద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయలు తక్కువ ధరలకు అందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి రమణారావు, చింతల శ్రీనివాస్, జి.సుజాత, సిహెచ్.అరుణ, లీలాసాగర్, ఆర్.శ్రీరాములు, పూర్ణ, కె. దుర్గారావు, ఎస్‌కె పీరుసాహెబ్, జె.కళ్యాణ్ కుమార్, ఎస్.అప్పన్న, డి.కాళేశ్వరరావు, వెంకటేశ్వరరావు, గోవిందు పాల్గొన్నారు. 29వ డివిజన్ మధురానగర్ పప్పుల మిల్లు సెంటర్లో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణయ్య, ముఠా నాయకులు బుజ్జి రామరాజు, పి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మధురానగర్‌లో...

ఆధునిక పరికరాలతో స్వర్ణ స్కాన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ

నగరంలోని సూర్యారావుపుటలో నూతనంగా ఏర్పాటుచేసిన స్వర్ణ స్కాన్స్‌ను ఆంధ్ర హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.వి. రమణమూర్తి ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వైద్య పరికరాలు స్వర్ణ స్కాన్స్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యాధి నిర్ధారణా పరీక్షల నిర్వహణలో 25 సంవత్సరాలుగా అనుభవం ఉన్న డాక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణ స్కాన్స్ ఏర్పాటు చేశారని, వ్యాధి నిర్ధారణకు సంబందించి అన్ని రకాలైన వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ వి.ఎన్.వరప్రసాద్ మాట్లాడుతూ ఈప్రాంతంలో ఆరోగ్య రక్షణలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈనూతన ఇమేజింగ్ సెంటర్ నందు అత్యుత్తమ డయాగ్నస్టిక్స్ సేవలను అధునాతన పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ సెంటర్ నందు నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన రేడియాలజిస్టులు సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.అమరనాథ్, డాక్టర్ వై.జ్యోత్స్న, డాక్టర్ జి.ఈశ్వర్, డాక్టర్ జి.వి.మోహన్ ప్రసాద్, డాక్టర్ పి.దుర్గాప్రసాద్, డాక్టర్ కె.ప్రభాదేవి పాల్గొన్నారు.

తానా సభలో ఆంజనేయులుకు సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో జరుగుతున్న తానా మహాసభల్లో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులును ఘనంగా సత్కరించారు. పాడి రైతుల అభివృద్ధికి విశేష కషి చేస్తున్న కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుని తానా

అధ్యక్షులు లావు అంజయ్యచౌదరి, కోఆర్డినేటర్లు రవి పొట్లూరి, రాజా కసుకుర్తి, తానా కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజయ్యచౌదరి మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు అందిస్తున్న పాల సేకరణ ధర, బోనస్, పాడి రైతు, పశు సంక్షేమ కార్యక్రమాలు పాడి రైతు అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా తానా వారి సహకారంతో పాడి రైతు అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు.

ఉచిత బస్సులు ఏర్పాటు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి యాత్రికుల కోసం దుర్గా ఘాట్ నుండి ఓం టర్నింగ్ వరకు రెండు బస్సులను ఆదివారం ప్రారంభించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ ఉచిత బస్సులను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో దుర్గా

ఘాట్ నుండి ఓం టర్నింగ్ వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్ధా రాంబాబు, నంబూరి రవి, కట్టా సత్తయ్య, చింతా సింహాచలం, కేసరి నాగమణి, తొత్తడి వేదకుమారి, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరు కెవిఎస్ కోటేశ్వరరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ డివివి సత్యనారాయణ పాల్గొన్నారు.

విజయవాడలో 'అన్నపూర్ణ ఫొటోస్టూడియో'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవాడ నగరంలో అన్నపూర్ణ ఫోటో స్టూడియో చిత్ర బృందం సందడి చేసింది. చైతన్యరావు, లావణ్య హీరో హీరోయిన్లుగా చెందు ముద్దు దర్శకత్వంలో రూపొందిన అన్నపూర్ణ ఫోటోస్టూడియో చిత్రం ప్రమోషన్‌లో భాగంగా లబ్బీపేటలోని శ్రీ చైతన్య కాలేజ్, గూడవల్లి లోని శ్రీ చైతన్య డేస్ స్కాలర్స్ క్యాంపస్ లో విద్యార్థులతో కలిసి చిత్ర విశేషాలను వారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరోహీరోయిన్లతో సెల్ఫీలు దిగేందుకు విద్యార్థులు పోటీపడ్డారు ఈ సందర్భంగా హీరో చైతన్య రావు మాట్లాడుతూ అన్నపూర్ణ ఫోటో స్టూడియో 'ఇచ్చట అందమైన ఫోటోలు తీయబడును' అనేది ఉపశీర్షికతో ఈ చిత్రాన్ని నిర్మించారని చెప్పారు. ఇప్పుడున్న ఫాస్ట్ లైఫ్ నుంచి దూరంగా ప్రేక్షకులను 1980 నేపథ్యంలోకి తీసుకువెళ్లే సినిమా ఇది అన్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథే ఈ చిత్రం.అని తెలిపారు. అనంతరం దర్శకుడు చందు మాట్లాడుతూ కథలో ఉన్న ట్విస్టు, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను అలరిస్తాయని అన్నారు. ఫన్,థ్రిల్లింగ్, క్రైమ్ ఎలిమెంట్స్తో సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు తప్పక నచ్చుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హీరోయిన్ లావణ్య సాహుకార మాట్లాడుతూ తెలుగులో నటిస్తున్న తన తొలి చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని ఆమె కోరారు. ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఎంతో అద్భుతంగా తీశారని చిన్న సినిమాను ప్రేక్షకులు విజయవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు.

పేదల సంక్షేమంపై దృష్టి పెట్టాలి : బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ నాని సూచనల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ ధనేకుల వెంకటసుబ్బారావు, డివిజన్ అధ్యక్షులు సందక సురేష్ ఆధ్వర్యంలో 56వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.బేగ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందక పేదలు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. బటన్ నొక్కాలనే అర్భాటం, సాక్షి ప్రతికకు ప్రకటనలు ఇవ్వాలనే ఉత్సాహం తప్ప పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే ఆలోచన సిఎం జగన్‌కు లేదన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడం వల్ల చాలా మంది ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలలోనే ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దిన శ్యాంసుందర్, మెళ్లీ దుర్గారావు, గార్లపాటి పద్మాకర్ నాయుడు, లక్కు శాంతి, లక్ష్మి, అప్పల నాయుడు, సారిపల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఇటీవల విడుదలైన నీట్-2023లో విజయం సాధించిన శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులను ఆదివారం కంకిపాడులోని సంస్థ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య ఫౌండర్, చైర్ పర్సన్ బొప్పన ఝాన్సీలక్ష్మీభాయ్ , చైర్మన్ డాక్టర్ బి.స్. రావు, అకాడమిక్ డైరెక్టర్ బొప్పన శుష్మ, ప్రముఖ కార్డియలాజిస్ట్ డాక్టర్ కృష్ణచంద్ హాజరయ్యారు. ఈ విజయోత్సవంలో ఆలిండియా ఓపెన్ కేటగిరీ లో మొదటి రాంక్ సాధించిన చిరంజీవి బోర వరుణ్ చక్రవర్తి తల్లిదండ్రులతో సహా హాజరై సన్మానాన్ని స్వీకరించారు. బోర వరుణ్ చక్రవర్తి మాట్లాడుతూ తాను కూడా మొట్టమొదట అందరిలాగే నేను కూడా సామాన్య విద్యార్థి నే అని హోమ్ సిక్ ఉండేదని ఇంటి మీద తల్లిదండ్రుల మీద బెంగగా ఉండేదని తెలిపారు. అలాగే తన కర్తవ్యాన్ని దష్టిలో పెట్టుకొని ఏదైనా సాధించి తన తల్లిదండ్రులకు ఆనంద పరచాలని వాళ్ళ కోరికను తీర్చాలన్నా దఢ సంకల్పంతో మంచి ర్యాంక్ కోసం ప్రయత్నించి అనూహ్యంగ దేశంలోనే మొట్టమొదటి ర్యాంక్ సాధించి తల్లిదండ్రులను ఎంతో ఆనంద పరిచి తోటి విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా నిలవటం చాల సంతోషంగ ఉందని తెలిపాడు. ఈ సందర్భంగా బొప్పన ఝాన్సీలక్ష్మీభాయ్ మాట్లాడుతూ కాలానికివున్నటువంటి ప్రాముఖ్యతను జీవితంలో ఉన్నత ఆశయాన్ని లక్ష్యాన్ని నిర్ధారించుకొని దాన్ని సంధించే వైపు విద్యార్థులు అడుగులు వెయ్యాలని తెలిపారు. అలాగే సమాజంలో చుట్టూవున్నటువంటి చెడును కాకుండా మంచిని చూసి మనము ఎంతో నేర్చుకోవాలని దాన్ని చూసి స్ఫూర్తి పొందాలని తెలిపారు. బొప్పన శుష్మ మాట్లాడుతూ నిరంతరం సామాన్యమైనటువంటి విద్యార్థులను అత్యంత ప్రతిభావంతులగా తీర్చిదిద్దడం కోసమే కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం ఇంకా అద్భుతమైన రిజల్ట్స్ కోసం ప్రయత్నం చేస్తున్నాం అని తెలిపారు. తల్లిదండ్రులకు ఎటువంటి ఆశయాలతో ఐతే పిల్లలని శ్రీ చైతన్య విద్యాసంస్థలలో జేర్పిస్తున్నారో ఆ ఆశయాలని నెరవేర్చడం

కోసం విద్యార్థులు ప్రయత్నించాలని తెలిపారు. డాక్టర్ బి.స్.రావు గారు విజేతలను అభినందించారు. శ్రీ చైతన్య జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో ఇటు నీట్ పరీక్షలోను అటు ఐఐటిజెఈఈ మెయిన్స్, పరీక్షలలోను మొదటి ర్యాంక్స్ అనేది గతంలో ఏ విద్యాసంస్థలకి కూడా ఊహించలేనటువంటి అత్యుత్తమైనటువంటి విజయాలు అందించిన అధ్యాపకులకు, అడ్మినిస్ట్రేటర్స్ కు, విద్యార్థులకు బొప్పన శుష్మ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి ర్యాంక్ సాధించిన బోర వరుణ్ చక్రవర్తి అలాగే ఆలిండియా ఓపెన్ కేటగిరీలో వేయిలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో సన్మానించి గోల్డ్ మెడల్స్ తోటి సత్కరించడం జరిగింది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.